

శుక్రవారం 22 ఆగస్టు 2025 పేజీలు : 10


## చెరువుల తలపిస్తున్న పెబ్బేరు మోడల్ స్కూల్ ఆవరణం



# ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన నిర్మించుకోవాలి





తమకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు త్వరిత గతిన నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు.గురువారం ధన్వాడ మండల కేంద్రంలోని బీసీ కాలనీ నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను ఆమె పరిశీలించారు. ఆ కాలనీ లో మొత్తం నాలుగు ఇండ్ల నిర్మాణ పనులు కొనసాగుతుండగా కలెక్టర్ మూడు ఇళ్లను చూశారు.ఒక ఇల్లు స్లాబ్ దశలో, మరో ఇల్లు బేస్ మెంట్, ఇంకో ఇల్లు స్లాబ్ పూర్తయింది.స్లాబ్ పూర్తయిన ఇంటిని చూసిన కలెక్టర్ ఆ ఇంటి లబ్ధిదారురాలైన శారద ను శాలువాతో సన్మానించారు. ధన్వాడ మండలానికి 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా అందులో ధన్వాడ మండల కేంద్రానికి 102 ఇండ్లు మంజూరు అయ్యాయని వాటిలో స్లాబ్ పూర్తయిన మొదటి ఇల్లు మీదే అని ఈ సందర్భంగా కలెక్టర్ ఆమెను అభినందించారు.

## ధాన్యం సేకరణకు ముందస్తుగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి



వానా కాలం 2025-26 సీజన్ లో జిల్లాలో ధాన్యం సేకరణకు ముందస్తుగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆయా శాఖల అధికారులను రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి ఆదేశించారు.

## వర్షా కాలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

వర్షాల వలన దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించిన రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్

జిల్లా కలెక్టర్ కార్యాలయం లో వివిధ శాఖల అధికారులతో వర్షాలు కారణంగా తలెత్తిన పరిస్థితులపై, సహాయక చర్యలపై సమీక్ష



# చెరువుల తలపిస్తున్న పెబ్బేరు మోడల్ స్కూల్ ఆవరణం

**పెబ్బేరు ఆగస్టు 21 (ప్రజాజ్యోతి)**బీరాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల విద్యార్థుల కు నాణ్యమైన విద్య అందించేందుకు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూనే ఉన్న క్షేత్రస్థాయిలో సమస్యలు మాత్రం పరిష్కారం కాని దిశగా సాగుతున్నాయి వర్షాకాలం రాగానే పెబ్బేరు మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలవరణం చెరువుల మారిపోతుంది ప్రధాన గేటు దగ్గర నిలిచిపోయి వర్షపు నీటితో విద్యార్థులు ఉపాధ్యాయులు తరగతులలోకి ప్రవేశించడమే కాక ఆడుకోవడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు జాతీయ రహదారి పక్కన ఉన్న ఈ పాఠశాలలో మోడల్ స్కూల్ 495 మంది జూనియర్ కళాశాలలో 295 మంది విద్యార్థులు చదువుతున్నారు అయితే సర్వీసు రోడ్డు లేకపోవడంతో ప్రతిరోజు విద్యార్థులు రాంగ్రోట్లో ప్రయాణం చేసి ప్రమాదాలు వారిని పడుతున్నారు బీవర్షం పడితే నీటితోనే నిండిపోవడం విద్యార్థులకు పెద్ద తలనొప్పిగా మారిపోయింది ముఖ్యంగా బాలికలు మహిళా ఉపాధ్యాయులు ఆవరణలో నిలిచిన నీళ్ల వల్ల తరగతుల వరకు వెళ్లడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు వర్షం పడితే గేటు దగ్గర నీళ్లు నిండిపోతాయి తరగతి గదుల్లోకి వెళ్ళేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం చిన్న గేట్ ద్వారా వెళ్లాల్సి వస్తుంది అని ఏడో తరగతి విద్యార్థి దివ్యాతి తెలిపారుబీ ఆవరణంలో నీళ్ల నిలవడంలో ఆటలాడుకోవడానికి



కూడా ఇబ్బందిగా మారింది మహిళా ఉపాధ్యాయులు బాలికలు చాలా ఇబ్బంది పడుతున్నారని 8వ తరగతి విద్యార్థి రాజేశ్వరి ఆవేదన వ్యక్తం చేశారుబీ గత కొన్ని ఏళ్లుగా ఈ సమస్య కొనసాగుతూనే ఉన్నప్పటికీ పరిష్కారం కోసం అధికారులు ప్రజాప్రతినిధులు చర్యలు చేపట్టకపోవడం తల్లిదండ్రులు ఆగ్రహం గురిచేస్తుంది నీటి నీళ్లతో దుర్వాసన పరిసర కాలుష్యం పెరుగుతున్నదంతో విద్యార్థులకు అనారోగ్య ప్రమాదం పొంచి ఉంది ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న ఈ సమస్యకు పరిష్కారాన్ని లేకపోవడం విశేషం బడుగు పిల్లల చదువుకు సంబంధించిన సమస్యలు పాలకులకు పట్టనట్టే ఉందని తల్లిదండ్రులు మండిపడుతున్నారు

# పారిశుద్ధ్య పనుల కోసం స్థానిక సంస్థలకు తక్షణమే నిధులు మంజూరు చేయాలి

ం- సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ నాయకులు పి తాయప్ప

**దామరగిద్ద ఆగస్టు 21(ప్రజాజ్యోతి):** సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం దామరగిద్ద మండలంలోని ఆయా గ్రామాల గ్రామపంచాయతీలకు పారిశుద్ధ్య పనుల కోసం స్థానిక సంస్థలకు తక్షణమే నిధులు మంజూరు చేసి ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించాలని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ నాయకులు పి తాయప్ప అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో పారిశుద్ధ్య పరిస్థితులు అత్యంత అధ్వాన్నంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వ నిధులు అందక పోవడంతో స్థానిక సంస్థలు మురికి కాలువలను శుభ్రం చేయలేకపోతున్నారని తెలిపారు. ఫలితంగా మురికి కాలువలు దుర్వాసనతో నిండిపోయి దోమలు ఈగలు విపరీతంగా పెరిగిపోయి అపరిశుభ్ర వాతావరణం దోమల బెడద వల్ల ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటు ముఖ్యంగా డెంగ్యూ మలేరియా వంటి జ్వరాలతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. కొన్ని చోట్ల ఈ వ్యాధుల కారణంగా ప్రాణాలు కోల్పోయిన ఘటనలు కూడా చోటు చేసుకున్నాయని అన్నారు. తీవ్రమైన ఈ సమస్య పట్ల



అధికారులు ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. వెంటనే ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు పారిశుద్ధ్య పనుల కోసం అవసరమైన నిధులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో వివిధ డిమాండ్ లతో కూడిన వినతిను పత్రం ఎంపీడీఓ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు ఎస్ సాయికుమార్ పివైఎల్ జిల్లా కోశాధికారి పి మధు నాయకులు నరసింహ రాజు ఖాసీం తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన నిర్మించుకోవాలి

:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఆగస్టు21: తమకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు త్వరిత గతిన నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు.గురువారం ధన్వాడ మండల కేంద్రంలోని బీసీ కాలనీ నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను ఆమె పరిశీలించారు. ఆ కాలనీ లో మొత్తం నాలుగు ఇండ్ల నిర్మాణ పనులు కొనసాగుతుండగా కలెక్టర్ మూడు ఇళ్లను చూశారు.ఒక ఇల్లు స్లాబ్ దశలో, మరో ఇల్లు బేస్ మెంట్, ఇంకో ఇల్లు స్లాబ్ పూర్తయింది.స్లాబ్ పూర్తయిన ఇంటిని చూసిన కలెక్టర్ ఆ ఇంటి లబ్ధిదారురాలైన శారద ను శాలువాతో సన్మానించారు. ధన్వాడ మండలానికి 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా అందులో ధన్వాడ మండల కేంద్రానికి 102 ఇండ్లు మంజూరు అయ్యాయని వాటిలో స్లాబ్



పూర్తయిన మొదటి ఇల్లు మీదే అని ఈ సందర్భంగా కలెక్టర్ ఆమెను అభినందించారు.ఇండ్లను దశల వారీగా త్వర త్వరగా నిర్మించుకుంటే డబ్బులు జమ అవుతాయని, మండలంలో మిగతా ఇండ్ల నిర్మాణాలను కూడా తొందరగా నిర్మించుకునేలా అధికారులు లబ్ధిదారులను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు.

## పెబ్బేరు నగర ఏబీవీపీ నూతన కార్యవర్గం ఎన్నిక



**పెబ్బేరు ఆగస్టు 21 (ప్రజాజ్యోతి)**బీఅఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పెబ్బేరు నగర శాఖ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కన్వీనర్ శ్రీ అర్జున్ సాతర్ల గారు ముఖ్య అతిథిగా పాల్గొని, నూతనంగా ఎన్నుకున్న నగర కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా శివ పెబ్బేరు నగర కార్యదర్శిగా అధికారికంగా ప్రకటించడం జరిగింది. తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ శివ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జిల్లా శాఖ కు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. విద్యార్థుల సమస్యలపై పోరాటం చేస్తూ, విద్యార్థుల్లో జాతీయత భావనను బలపరిచేలా కృషి చేస్తాను. క్రమశిక్షణ, సేవా దృక్పథంతో విద్యార్థుల సేవలో నిరంతరం పనిచేస్తాను" అని తెలిపారు. ఈ కార్యవర్గంలో నగర సంయుక్త కార్యదర్శులు: ఓంకార్,అరుణ, జ్యోతి, విజయంద్ర నగర ఉపాధ్యక్షులు: అఫ్రీద్, లహరి, భావన తదితర విభాగాల్లోనూ నాయకులను ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ అర్జున్ సాతర్ల మాట్లాడుతూ 'విద్యార్థి సంక్షేమం కోసం నిరంతరం సేవ చేసే, సమాజ మార్పుకు తోడ్పడే నాయకత్వాన్ని ఏబీవీపీ ఎదుగుతోంది. పెబ్బేరు శాఖ నుంచి వస్తున్న ఈ నూతన నాయకత్వ బృందం విద్యార్థి హక్కుల కోసం పోరాడుతుందనే నమ్మకం ఉంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనేకమంది కార్యకర్తలు, విద్యార్థి నాయకులు పాల్గొని విజయవంతంగా నిర్వహించారు.

## సీఎంఆర్ డెలివరీలను త్వరగా పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ రెవెన్యూ కీమ్యా నాయక్



**రేవల్లి, ఆగస్టు 21 (ప్రజా జ్యోతి):** ఖరీఫ్ 2024-25 సీజన్‌కు సంబంధించిన సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) డెలివరీలను త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ కీమ్యా నాయక్ ఆదేశించారు. గురువారం పానగల్ మండలంలోని మేహరూన్, మల్లికార్జున రైస్ మిల్లులను ఆయన తనిఖీ చేసి, ధాన్యం నిల్వలు, ప్రాసెసింగ్ వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని నిర్ణీత గడువులోగా మిల్లింగ్ చేసి, బియ్యాన్ని ప్రభుత్వానికి అప్పగించాలని సూచించారు. డెలివరీలో జాప్యం జరిగితే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. రైస్ మిల్లు యజమానులు సహకరించి, త్వరగా బియ్యాన్ని పౌరసరఫరాల సంస్థకు అందించాలని కోరారు. పౌరసరఫరాల శాఖ డీఎం జగన్ మోహన్, డీసీఎస్ఓ కాశీ విశ్వనాథ్, తహసీల్దార్ సత్యనారాయణ రెడ్డి, తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.

# వనపర్తి జిల్లా పరిషత్ పీఠాన్ని కైవసం చేసుకుంటాం..!

**– జిల్లా అభివృద్ధిలో కంకణబద్దులం అవుతాం**

**– బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్**

**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 21 (ప్రజా జ్యోతి):** త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి ప్రజల ఆశీర్వాదంతో వనపర్తి జిల్లా పరిషత్ పీఠాన్ని కైవసం చేసుకుంటామని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీ పొలిటికల్ జేఏసీని స్థాపించి ఓ వైపు బీసీల హక్కుల కోసం పోరాడుతూనే ఈ ప్రాంత బిడ్డగా ఇక్కడ జరుగుతున్న అవినీతిని, అధికారులు, ప్రజాప్రతినిధుల అలసత్వాన్ని ఎండగడుతున్నానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కులగణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా కల్పించేందుకు అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపినా ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పదవులలో బీసీలకు 42 శాతం కేటాయించాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ పొలిటికల్ జేఏసీ తమ అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకుని జిల్లాలోని సమస్యలను పరిష్కరిస్తామన్నారు. బీసీలు పార్టీల వారీగా విడిపోకూడదని, ఖచ్చితంగా గెలిచేలా వ్యూహాత్మక ఎత్తుగడలు ఫాలో కావాలని వివరించారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న బీసీల మధ్య చిచ్చు పెట్టేందుకు కొందరు నాయకులు కుట్రలు చేస్తుంటారని, వీటిపై అప్ర మత్తంగా ఉండాలని



సూచించారు. రాజ్యాధికారానికి మూలం స్థానిక సంస్థలని, వాటిని చేజిక్కించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజల కోసం పనిచేసే వారిని ప్రజలే గెలిపిస్తారని, ప్రజల సమస్యలపై స్పందించి వాటి పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజల కోసం పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు అరవింద చారి, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, కొత్తకోట మండల అద్యక్షులు అంజన్న యాదవ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, శ్రీరంగాపూర్ మండల అద్యక్షుడు ధర్మేంద్ర సాగర్, ప్రధాన కార్యదర్శి అస్కని రమేష్, మదనాపూర్ మండల కన్వీనర్ నరసింహ యాదవ్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# మరికల్ పీ హెచ్ సీ ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఆగస్టు21:**మరికల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తనిఖీ చేశారు. ఆస్పత్రి లో ఉన్న మందుల గదికి వెళ్లి నిల్వ ఉన్న వివిధ రకాల మందులను ఆమె పరిశీలించారు.ఎన్ని నెలలకు మందుల సరఫరా జరుగుతుందని మెడికల్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి పరిధిలో ఉన్న 7 సబ్ సెంటర్ల కు మందులను పంపిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. మందుల జాబితాను చూశారు. పక్కనే ఉన్న టీకాల గదిలోకి వెళ్ళి ఫ్రిజ్ లో నిల్వ ఉంచిన పలు వ్యాక్సిన్లను పరిశీలించారు. గది ముందు వేసిన కాలం చెల్లిన మందులను చూసి వాటిని ఎక్కడ పడితే అక్కడ పెడితే ఎలాగని ప్రశ్నించారు. వాటిని ఒక డబ్బాలో ప్యాక్ చేసి బయో వెస్టేజ్ వెహికిల్ లో వేసి పంపించాలని సూచించారు. అనంతరం ఆమె ఆస్పత్రిలోని ల్యాబోరేటరీ, ఇంజెక్షన్/ డ్రెస్సింగ్ రూమ్, ప్రసూతి గది, ఇన్ పేషెంట్ గదులను పరిశీలించారు. ఆస్పత్రిలో నెలకు ఎన్ని ప్రసవాలు జరుగుతాయని, గత నెలలో ఎన్ని జరిగాయని అడిగి తెలుసుకున్నారు. ఇన్ వార్డులో చికిత్స పొందుతున్న ఓ గర్భిణి కి సంబంధించిన ఆరోగ్య వివరాల కార్డును పరిశీలించారు. అనంతరం ఆస్పత్రి బయట నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకురావాలని, రోగుల బంధువుల నిరీక్షణ గది చుట్టూ, అలాగే ఆస్పత్రి ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగింప చేసి పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఎంపీవో పావని కి సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలన మద్వార్ మార్గంలోని శాంతి నగర్ కాలనీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. అక్కడున్న రెండు ఇండ్లల్లో ఒక ఇల్లు ఇంకా బేస్ మెంట్ కూడా పూర్తి కాకపోవడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. మరికల్ మండల కేంద్రానికి మంజూరైన 65 ఇండ్లల్లో కేవలం 11 ఇండ్ల నిర్మాణాలు బేస్ మెంట్ దశలోనే అది కూడా అసంపూర్తిగా ఉన్నాయని, ఇలాగైతే కుదరదని, ఇంకా బేస్ మెంట్ మార్కింగ్ కానీ వాటిని రద్దు చేయాలని ఆమె ఆదేశించారు. ఇసుక సమస్య, వర్షాల వల్ల ఇండ్ల నిర్మాణాలు ఆలస్యం అవుతున్నాయని అధికారులు తెలపగా వర్షాలు వారం రోజుల నుంచి కురుస్తున్నాయనీ, అంతకు ముందు ఏం చేశారని ప్రశ్నించారు. ఇసుక సమస్య ఉంటే అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్య ను పరిష్కరించుకోవాలని, ఇప్పుడు ఇసుక సమస్య ఉందని చెప్తే ఎలాగని తహసిల్దార్ రామ్ కోటిని ప్రశ్నించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని రూ.5 లక్షలతో అమలు చేస్తోందని కానీ మీరు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎలాగని అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలోనే మరికల్ మండలంలో మంజూరైన 251ఇండ్ల నిర్మాణాలలో చివరి స్థానంలో ఉందని వెంటనే ఇండ్ల నిర్మాణాలలో పురోగతి సాధించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## మున్సిపాలిటీ వార్డులను శాస్త్రీయంగా విభజించాలి

**బిజెపి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి గుర్రాల రాంభూపాల్ రెడ్డి**



**కల్వకుర్తి ఆగస్టు 21 (ప్రజా జ్యోతి):** కల్వకుర్తి మున్సిపాలిటీలోని వార్డులను క్రమ పద్ధతిలో శాస్త్రీయంగా విభజన చేయాలని బిజెపి నాయకులు గురువారం ఆర్డీఓ కు వినతిపత్రం అందజేశారు. ఆర్డిఓ ఆఫీస్ లో జరిగిన ఓటర్ లిస్ట్ అవగాహన సదస్సులో బిజెపి నాయకులు పాల్గొన్నారు. కల్వకుర్తి ఆర్డీవో గా నూతనంగా నియమింపబడిన ఎంపీ జనార్దన్ రెడ్డి ని శాలువాతో సత్కరించారు. అనంతరం కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఓటర్ లిస్టులో గల పలు సమస్యలను లిఖితపూర్వకంగా అందజేశారు. అనంతరం కల్వకుర్తి మున్సిపాలిటీ బీజేపీ చైర్మన్ అభ్యర్థి గుర్రాల రాంభూపాల్ రెడ్డి అనంతరం మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలో వార్డులను విభజించేటప్పుడు గతంలో అధికార పార్టీ నాయకులకు అనుకూలంగా విభజన చేయడం జరిగిందని ఆరోపించారు. వార్డుల విభజన జరిగేటప్పుడు అన్ని పార్టీల సమ్మతి తీసుకోవాలని కోరారు. బిఎల్వోలు ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని ఆర్డీఓ కు చెప్పారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తిలక్ నగర్ కాలనీ ప్రజలకు స్థానికంగానే పోలింగ్ బూతు ఏర్పాటు చేయాలని సూచించారు. ఒక ఇంట్లోని ఓట్లు అన్నీ కూడా ఒకే వార్డులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 18 ఏళ్ళు నిండిన ప్రతి యువతీ యువకులకు వెంటనే ఓటర్ నమోదు కార్యక్రమం చేపట్టాలని కోరారు..ఇంటి నెంబర్ల ప్రకారం కాకుండా బౌండరీల ప్రకారం వార్డులు ఏర్పాటు చేయాలనే పలు సూచనల మేరకు ఓటర్ లిస్టులు తయారు చేయాలని.. ఏకపక్షంగా నిర్ణయం తీసుకుంటే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు బోడ నరసింహ, సీనియర్ నాయకులు, సూర్య కృష్ణ గౌడ్, నీరుకంటి రాఘవేందర్ గౌడ్, నరేడ్ల శేఖర్ రెడ్డి, సురేందర్ గౌడ్, పెద్దారి విజయ్, చందు ముదిరాజ్, పట్టణ ప్రధాన కార్యదర్శి నాప శివ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీపురం గ్రామములో ఘనంగా బొడ్రాతి ఉత్సవాలు

**పాల్గొన్న మక్తల్ మాజీ**

**ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి**



**నర్వ ఆగస్టు21( ప్రజాజ్యోతి )** నారాయణపేట జిల్లా నర్వ మండలం సిపూర్ (శ్రీపురం)గ్రామంలో గురువారం నాభిశిల(బొడ్రాయి) పున:ప్రతిష్టాపన ఉష వాళ్ళు జరిగాయి ఈ కార్యక్రమాలలో మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన మక్తల్ మాజీ శాసనసభ్యులు గౌరవ శ్రీ చిట్టెం రాంమోహన్ రెడ్డి గారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మాజీ కోప్షన్ సభ్యులు సలీమ్ గారు, మండల అధ్యక్షుడు మహేశ్వర రెడ్డి గారు, నియోజకవర్గ యువజన అధ్యక్షుడు గార్లపల్లి నరసింహ రెడ్డి , నాయకులు శ్రీనివాస్ గౌడ్ రామకృష్ణ,, రంగారెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# గణేష్ ఉత్సవాలకు డీజేలకు అనుమతి లేదు

**డీజే నిర్వాహకులకు మఖ్తల్ ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి హెచ్చరిక**




**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 21 (ప్రజా జ్యోతి):** మఖ్తల్ పట్టణంలో మతపరమైన పండుగలు, ఊరేగింపులు, జూలూస్‌లు, ర్యాలీలు వంటి కార్యక్రమాల సందర్భంలో డీజే సౌండ్స్ వినియోగానికి అనుమతి లేదని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, నారాయణపేట ఆర్డిఓ రామచందర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆ ఆదేశాలను అనుసరించి మఖ్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి మఖ్తల్ పోలీస్ స్టేషన్లో డీజే సౌండ్ సిస్టమ్ నిర్వాహకులకు అంటే ఆదేశాలకు కాపీలను అందజేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రాబోయే వినాయక చవితి, మిలాద్ ఉన్ నబి మతపరమైన పండుగలు, జూలూస్‌లలో డీజే పర్మిషన్ లేదని కఠినంగా అమలు చేస్తామని తెలిపారు. డీజేలు వాడితే శబ్ద కాలుష్యం పెరగడంతోపాటు, వృద్ధులు, చిన్నపిల్లలు, రోగులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని వివరించారు. డీజే సౌండ్స్ వాడకం వల్ల మతపరమైన ప్రదేశాల వద్ద విఘాతం, శాంతి భద్రతల లోపం, ట్రాఫిక్ సమస్యలు, గొడవల అవకాశాలు పెరుగుతున్నాయని తెలిపారు. గణేష్ , మిలాద్ ఉన్ నబి పండుగల సమయంలో డీజే వాడినట్లయితే డీజే లను సీజ్ చేసి సంబంధిత వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పౌరులందరూ పోలీసులకు సహకరించి, శాంతి భద్రతలను కాపాడడంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఎస్సై అన్ని సౌండ్ సిస్టమ్ ఓనర్స్‌కు ఆర్డిఓ ఆదేశాల కాపీలు డీజే సౌండ్స్ వినియోగం పూర్తిగా నిషేధమని తెలియజేశారు.

# ధాన్యం సేకరణకు ముందస్తుగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి



**- వానాకాలం 2025- 26 సీజన్ ధాన్యం సేకరణ ముందస్తు కార్యాచరణ సన్నాహక సమావేశం**

**మహబూబ్ నగర్ ఆగస్టు 21 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** వానా కాలం 2025-26 సీజన్ లో జిల్లాలో ధాన్యం సేకరణకు ముందస్తుగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆయా శాఖల అధికారులను రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో వానా కాలం 2025- 26 ధాన్యం కొనుగోలు ముందస్తు కార్యాచరణ పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ శాఖ క్రాప్ బుకింగ్ డేటా ప్రకారం మన జిల్లాలో వరి సాగు 171781 ఎకరాలలో జరిగినట్లు, దాదాపు 4.60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యము దిగుబడి అంచనా వేసినట్లు తెలిపారు ఇందులో 3.60 లక్షల మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం, లక్ష మెట్రిక్ టన్నులు దొడ్డురకం ధాన్యం ఉత్పత్తి అంచనా వేసినట్లు తెలిపారు. ఇందులో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం 3 లక్షల మెట్రిక్ టన్నులు ఉంటుందని అంచనా వేయడం జరిగిందని తెలిపారు. రైతులకు బోనస్ ఇవ్వడం వలన మార్కెట్ లో రేట్ లేకపోవడం వలన ఈ సారి సన్నరకం ధాన్యం అంతా కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అంచనా వేయడం జరిగిందని అన్నారు. మిగతా ధాన్యం స్థానిక వినియోగం, ఇతర ప్రైవేట్ ట్రేడర్స్, మిల్లర్లు కొనుగోలు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కి సరిపడా గన్ని బ్యాగ్ లు, మిల్లింగ్ సామర్థ్యం, స్టోరేజ్ స్పేస్ ముందుగానే ఏర్పాటు చేసుకునేలా ఇప్పుడే ప్రణాళికలు రూపొందించుకోవాలని పౌర సరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. మౌలిక సదుపాయాలు అనగా తగినన్ని టార్పాలిన్స్ కవర్లు, ప్యాడి క్లీనర్లు, ప్రేమ కొలిచే యంత్రాలు, తూకం యంత్రాలను సమాకుర్చుకోవాలని పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ను ఆదేశించారు ఇందుకోసం డీ అర్డీఓ-110, డీసీఓ - 79, పి.డి మెప్మా - 1 మొత్తం 190 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఇంకా అవసరం ఉన్న చోట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేలా సంబంధిత అధికారులు సన్నద్ధం గా ఉండాలని, ఎక్కడ కూడా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు 2025-26:వానా కాలం సీజన్ కు జీఅర్-ఏ ప్యాడి : 2389/- క్వింటాల్ కు సాధారణ రకం కు 2369/రూ.లు క్వింటాల్ కు మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రవి నాయక్ జిల్లా సహకార అధికారి శంకరాచారి, ఇలా మార్కెటింగ్ అధికారినీ బాలమణి, డి ఆర్ డి ఓ అడిషనల్ పిడి శారద, వ్యవసాయ శాఖ ఏడి హైమావతి ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మహిళలంతా మహారాణులుగా ఎదగాలి

**మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కవిత**



**నర్వ ఆగస్టు21(ప్రజాజ్యోతి )** నారాయణపేట జిల్లా నర్వ మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కవిత అన్నారు గురువారం నర్వ మండల మహిళా సమైక్య భవనము లో మండల స్థాయి గ్రామ సంఘాల సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మాట్లాడుతూ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో కోటిమంది మహిళలను కోటీశ్వరులు చేయాలని ఉద్దేశంతో ఈరోజు నర్వ మండల మహిళా సమైక్యలో కొత్త సంఘాల ఏర్పాటు చేయుట గాను నాలుగు రకాల సంఘాలు 1. దివ్యాంగుల వికలాంగుల సంఘం 2. వృద్ధుల మహిళా సంఘం 3. కిషోర్ బాలికలు 4. జనరల్ మహిళా సంఘాలు కొత్త సంఘాలు ఏర్పాటు చేసుకున్న గ్రామ ప్రోత్సాహం ద్వారా రివలింగ్ పండు కొత్త సంఘం చేసుకుంటే రూ.15000/వస్తావని ఏర్పాటు చేసుకోవాలని గ్రామ సంఘం అధ్యక్షులకు , వి ఏ ఓ లకు మరియు సిఆర్పి లకుఅవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఏపీఎం అంజప్ప మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు కవిత, సంతోషమ్మ మహాదేవప్ప సీసీ లు మండల సమైక్య అకౌంటెంట్ అమృత, కంప్యూటర్ ఆపరేటర్ రాము, తదితరులు పాల్గొన్నారు

## సియం.ఆర్ ధాన్యం ను

**నిర్దేశిత సమయంలోగా డెలివరీ చేయాలి**

**: రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి**



**మహబూబ్ నగర్ ఆగస్టు 21 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** 2024- 25 వానాకాలం సీజన్ కు సంబంధించి సి.యం.ఆర్ ధాన్యం ను నిర్దేశిత సమయంలోగా డెలివరీ చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి మిల్లర్లను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం, రెవెన్యూ కలెక్టర్ ఛాంబర్ లో వానాకాలం 2024-25 సి .ఏం.ఆర్ డెలివరీపై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి రైస్ మిల్లులో నిలువ ఉన్న ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లింగ్ చేసి సరఫరా చేయాలని మిల్లర్లను ఆదేశించారు. వానాకాలం 2024-25 ధాన్యం గడువు సెప్టెంబర్ 12 వరకు భారత ప్రభుత్వం పొడిగించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు ఈ సీజన్ లో 72105 మెట్రిక్ టన్నులు బియ్యం డెలివరీ చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 59,306 మెట్రి టన్నుల కస్టమ్ మిల్లింగ్ బియ్యాన్ని అంటే 82% డెలివరీ చేయడం జరిగిందని తెలిపారు. మిగతా 12800 మెట్రిక్ టన్నుల కస్టమ్ మిల్లింగ్ బియ్యాన్ని నిర్దేశిత గడువులోపు డెలివరీ చేయాలని ఆయన సూచించారు. సి.ఎం.ఆర్ రైస్ సమయానికి సరఫరా చేయడం ద్వారా పేదలకు ప్రభుత్వ పథకాల ద్వారా అందించే ఆహార భద్రతలో ఎటువంటి అంతరాయం కలగకుండా ఉంటుందని ఆయన అన్నారు. సన్న బియ్యాన్ని సమర్థవంతంగా డెలివరీ చేయాలని సూచించారు. ప్రతి రైస్ మిల్లులో నిలువ ఉంచిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ఎ. రవి నాయక్, జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్, పౌర సరఫరాల శాఖ డీ టీలు, మిల్లర్లు, పాల్గొన్నారు.

## శ్రీశైలం 98 జీవో నిర్వాసితుడు అనారోగ్య సమస్యలతో మృతి చెందిన బొల్లి,ఉషన్ కుటుంబాన్ని పరామర్శించి.పార్థివదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన నిర్వాసితులు.

**చిన్నంబాయి మండలం ఆగస్టు 21 (ప్రజాజ్యోతి)** శ్రీశైలం, నిర్వాసితుడు గుమ్మడం గ్రామానికి చెందిన బొల్లి, ఉషన్ అనారోగ్య సమస్యలతో మృతి చెందాడు ఈరోజు శ్రీశైలం నిర్వాసితులు మృతిని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఉషన్ గారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా 98 జీవో బాధితులు ఉమ్మడి జిల్లాల మాజీ ప్రెసిడెంట్ కురుమయ్య, డాగోజీ రావు, రంగస్వామి, వీరశేఖర్, సుధాకర్ తదితరులు మాట్లాడుతూ శ్రీశైలం నిర్వాసితుడు బొల్లి, ఉషన్ అనారోగ్య సమస్యలతో అకస్మాత్తుగా మరణించడం నిర్వాసిత కుటుంబాలపై తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఉషన్ గారు జీవో 98 ఉద్యోగుల కోసం పట్టుదలగా ఉండేవాడు . మహబూబ్ నగర్ జిల్లా గడియారం చౌరస్తా దగ్గర 189 రోజులు శ్రీశైలం నిర్వాసితుల ఉద్యోగాల కోసం నిరాహార దీక్ష లో పాల్గొన్నారు అలాగే బీచుపల్లి టెంపుల్ నుంచి 11 రోజులు పాదయాత్రలో భాగంగా హైదరాబాదు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్నారు ఎన్నోసార్లు హైదరాబాద్, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయాలను చుట్టూ ఉద్యోగాల కొరకు తిరిగారు శ్రీశైలం "ఉద్యోగావకాశం కోసం అనేకసార్లు కలెక్టర్ కార్యాలయాలను చుట్టూ ప్రయత్నించారు" తనకు తగిన అవకాశాన్ని పొందేందుకు అనేకసార్లు చేసిన ప్రయత్నాలు ఆశ్రయించినప్పటికీ శ్రీశైలం నిర్వాసితులకు తగిన ఉద్యోగ అవకాశాలు లభించలేదు. అన్నారు. మరణవార్త తెలిసిన వెంటనే ఈ విధంగా గ్రామాల 98 జీవో నిర్వాసితులు,ఉషన్ కుటుంబాన్ని పరామర్శించారు . ఆ కుటుంబ



సభ్యులకు మనో ధైర్యంగా ఉండాలని భగవంతుని ప్రార్థించారు. "ప్రస్తుత నిర్వాసిత కుటుంబాలకు తగిన ఉద్యోగావకాశాలు లభిస్తేనే ఉషన్ గారి ఆత్మకు శాంతి లభిస్తుంది"అని 98 జీవో నిర్వాసితుల నాయకులు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో శ్రీశైలం నిర్వాసితులు ఉమ్మడి జిల్లాల మాజీ ప్రెసిడెంట్ కురుమయ్య, డాగోజీ రావు, రంగస్వామి, వీరశేఖర్, సుధాకర్, హరి కుమార్ రెడ్డి, వెంకట్రాం రెడ్డి, రాఘవేంద్ర చారి, శ్రీనివాసులు గౌడ్, పురుషోత్తం, తదితరులు పాల్గొని ఉషన్, కుటుంబాన్ని ఓదార్చారు. బొల్లి, ఉషన్ గారి మృతి నిర్వాసితుల్లో విషాదాన్ని కలిగించిందని, వారి కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని నిర్వాసితులు ఆకాంక్షించారు పెద్ద సంఖ్యలో శ్రీశైలం నిర్వాసితులు పాల్గొన్నారు

## ఘనంగా చిట్టెం వెంకటేశ్వర్ రెడ్డి జయంతి వేడుకలు



**దామరగిద్ద ఆగస్టు 21 (ప్రజాజ్యోతి):** దామరగిద్ద మండలంలోని లోకుర్తి గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పీసీసీ ఉపాధ్యక్షుడు దివంగత నేత చిట్టెం వెంకటేశ్వర్ రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పలకలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇటి కార్యక్రమంలో జోగి రాజు నీరెటి సాయికిరణ్ కె శ్రీను మై పాషా నరేష్ కుమార్ పంచాయతీ కార్యదర్శి స్వరూప అంగన్వాడీ టీచర్స్ సంతోష రేణుక తదితరులు పాల్గొన్నారు.

## మన గ్రోమోర్ కేంద్రాన్ని తనఖీ చేసిన కలెక్టర్



నాగర్ కర్నూల్ : ఆగస్టు 21 ప్రజా జ్యోతి బిజినపల్లి మండల కేంద్రంలోని మన గ్రోమోర్ క్రిమిసంహారకమందుల విక్రయ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బాధవత్ సంతోష్ గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యూరియాను వ్యవసాయ సాగుకు మాత్రమే వినియోగించాలని, రైతులు భూమి ప్రకారమే ఎరువులు వాడాలని, అధిక వాడకంతో నేల సాంద్రత దెబ్బతింటుందని సూచించారు.

# పనుల జాతర ప్రారంభం

-పారిశుద్ధ్య కార్మికులు,హరిత సంరక్షకులకు సన్మానాలు

-గ్రామీణాభివృద్ధి అధికారి చిన్న ఓబులేశు



**నాగర్ కర్నూల్: ఆగస్టు 21 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లాలోని గ్రామాల్లో, క్షేత్రస్థాయి లో నూతన గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడి భవనాలు, స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ)ద్వారా చేపట్టిన సెగ్రిగేషన్ షెడ్, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్, ఇందిరా మహిళా శక్తి, ఉపాధి భరోసా క్రింద వ్యక్తిగత ఆస్తుల కల్పన పనులైన కొట్టం, కోళ్ల షెడ్, గొర్రెల షెడ్, పండ్ల తోటలు, వానపాముల ఎరువుల భూగర్భ జలాలు పెంచే ఫారం పాండ్స్, ఊట కుంటలు వంటి పనులకు ప్రారంభోత్సవాలు, భూమి పూజలు పెద్ద ఎత్తున జాతర మాదిరిగా నిర్వహించనున్నారని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి చిన్న ఓబులేష్ ఒక ప్రకటనలో తెలిపారు. క్షేత్రస్థాయిలో ఉపాధి హామీ పథకంలో ఎక్కువ రోజులు పనిచేసిన కూలీలను, దివ్యాంగులను, పారిశుద్ధ కార్మికులను, హరిత సంరక్షకులను కార్యక్రమంలో సన్మానించనున్నట్లు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి అధికారులు, ఉపాధి హామీ, స్వచ్ఛభారత్, ఆర్. డబ్ల్యు.ఎస్ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, వాటర్ షెడ్ వంటి అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ ఆదేశించారని వివిధ శాఖల అధికారులు కార్యక్రమాన్ని సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మురహరి దొడ్డిలో ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్

(ప్రజా జ్యోతి) /ఆగస్టు/21/2025/ కృష్ణ మండలం పరిధిలో



మురహరి దొడ్డి గ్రామంలో కాల్వాల చెన్నమ్మ ఇంటి దగ్గరిలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ప్రమాద పో చి ఉందని జనావాసాలకు దగ్గరగా, చేతికి అందే ఎత్తులో ఉన్న ఈ ట్రాన్స్ ఫార్మర్ ఉంది. దీనివల్ల రైతులు, పిల్లలు, పశువులు, ప్రమాదం పోచి ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్రాన్స్ ఫార్మర్ ప్రమాదకరంగా ఉన్న అధికారులు చూసిచూడనట్టు వదిలేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి ప్రధాన ఇండ్ల మధ్యలో అడ్డంగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్ ను మరో చోటికి మార్చాలని స్థానికులు కోరుతున్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

-డిజాస్టర్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్



**నాగర్కర్నూల్ : ఆగస్టు 21 ప్రజా జ్యోతి** డిజాస్టర్ అండ్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్ నాగర్కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తో కలిసి గురువారం నాగర్కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని చర్ల తిరుమలపూర్, సిర్సవాడ తదితర వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వరద ముంపు ప్రాంతాల్లో పునరావాసం,సహాయక చర్యలు, ప్రజల అవసరాలు, శానిటేషన్ వంటి అంశాలపై సమీక్ష నిర్వహించి, స్థానిక అధికారులకు తగిన సూచనలు అందిస్తూ, బాధితులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం తరఫున అవసరమైన అన్ని సహాయాలు అందుబాటులో ఉంటాయని ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధికారులు 24 గంటలు అప్రమత్తంగా ఉంటారని తెలిపారు. అధికారుల బృందం పర్యటనలో రెవెన్యూ, మున్సిపల్, పోలీస్, ఆర్డబ్ల్యుఎస్, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# డ్రగ్ మహమ్మారిని నిర్మూలిదం
# భావితరాలకు మంచి భవిష్యత్తుని అందిద్దాం

విద్యార్థులకు అవగాహన కార్యక్రమం చేపట్టిన
మిషన్ పరివర్తన, మిషన్ శక్తి బృందం




**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 21 (ప్రజా జ్యోతి):** మహిళా శిశు సంక్షేమ శాఖలోని జిల్లా మహిళా సాధికారిక కేంద్రం అధ్వర్యంలో గురువారం చిట్యాల మహాత్మ జ్యోతిబాపూలే బిసి వెల్ఫేర్ పాఠశాలలో నాషా ముక్త్ భారత్ అభియాన్-2025 లో భాగంగా యాంటీ డ్రగ్స్, టోల్ ఫ్రీ నెంబర్స్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. మిషన్ పరివర్తన కోఆర్డినేటర్ సాయి లీల, డి హెచ్ ఈ డబ్ల్యు ఫైనాన్షియల్ లిటసి సుమ మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా విద్యార్థులతో సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గంజాయి నిర్మూలన, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా తీసుకుంటున్న చర్యలలో భాగంగా మాదకద్రవ్య దుర్వినియోగం యొక్క దుష్ప్రభావాల గురించి విస్తృత అవగాహన కల్పించే లక్ష్యంతో దేశవ్యాప్తంగా నాషా ముక్త్ భారత్ అభియాను అమలు చేస్తోందని అన్నారు. మాదక ద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని, నేను లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అదే విధంగా యాంటీ డ్రగ్ టోల్ ఫ్రీ నెంబర్ 1908 గురించి విద్యార్థులకు వివరించారు. అదే విధంగా సుమ మాట్లాడుతూ సైబర్ క్రైమ్, బాలల చట్టాలు, చైల్డ్ లేబర్, బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. టోల్ ఫ్రీ నెంబర్స్ బాలలకు 1098, సైబర్ క్రైమ్ సంబంధించి 1930, మహిళలకు గృహహింస 181, పోలీస్ 100, వయోవృద్ధులు 14567 టోల్ ఫ్రీ నెంబర్లు వాటి ఉపయోగాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారిక కేంద్రం స్పెషలిటీ ఫైనాన్షియల్ లిట్రేసీ సుమ, మిషన్ పరివర్తన కమ్యూనిటీ ఎడ్యుకేటర్ సాయి లీల, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు గణితం బోధించిన కలెక్టర్

-బాలికలు విద్యాభివృద్ధిలో ముందుండాలి
-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్: ఆగస్టు 21 ప్రజా జ్యోతి** నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని బిజినపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా కలెక్టర్ మొదటగా పాఠశాల భవనం, తరగతి గదులు, ప్రాంగణం, పరిసరాల పరిశుభ్రతను సమీక్షించి, విద్యార్థులు ఎంతమంది తరగతులకు హాజరయ్యారో, ఉపాధ్యాయుల హాజరును పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిని అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో అందిస్తున్న బోధన నాణ్యత,మౌలిక సదుపాయాలు,మరుగు దొడ్ల వాడకం,తాగునీటి సౌకర్యంవంటి అంశాలపై ఆరా తీశారు.పదవ తరగతి విద్యార్థులకు కలెక్టర్ స్వయంగా గణిత సబ్జెక్టులో పాఠం బోధిస్తూ,వారి అర్థం చేసుకునే స్థాయిని మరియు సామర్థ్యాలను పరిశీలించి,గణిత సబ్జెక్టులో కష్టమైన ప్రశ్నలను సులభంగా అర్థమయ్యే రీతిలో వివరిస్తూ విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెంచేలా బాలికలను ప్రోత్సహించారు.అనంతరం విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ క్రమంతప్పకుండా చదువుకోవాలని పరీక్షలను ధైర్యంగా రాయాలని పాఠశాల విద్య నాణ్యత మెరుగుపడటమేకాకుండా, భవిష్యత్తులో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. బాలికలు విద్యాభివృద్ధిలో ముందుండాలని విద్య ద్వారానే భవిష్యత్తు మెరుగవుతుంది చదువుతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంచుకోవాలని, ఉపాధ్యాయులు చెప్పే విషయాలను శ్రద్ధగా విని శ్రధతో చదవాలన్నారు.విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడానికి సృజనాత్మక పద్ధతుల్లో బోధన చేయాలని, ఉపాధ్యాయులకు సూచించారు. కలెక్టర్ ఆకస్మిక తనిఖీతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.తమతో కలెక్టర్ నేరుగా గణితం బోధించడం ప్రత్యేక అనుభవమని పలువురు విద్యార్థినిలు పేర్కొన్నారు.

# ఎల్లమ్మ తల్లి దీవెనలు అందరిపై ఉండాలి

మున్సిపల్ మాజీ చైర్మన్ యద్మ సత్యం



**కల్వకుర్తి, ఆగస్టు 21 (ప్రజా జ్యోతి) :** శ్రీ ఎల్లమ్మ తల్లి దీవెనలు ప్రజలందరిపై ఉండాలని కల్వకుర్తి మున్సిపల్ మాజీ చైర్మన్ యద్మ సత్యం అమ్మవారిని కోరారు. గురువారం మున్సిపల్ పరిధిలోని సంజాపూర్ గ్రామ దేవత శ్రీ ఎల్లమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా ఎల్లమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజాలు చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో పంటలు బాగా పండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో నాయకులు మారోజు మధు, నాగేష్ గౌడ్, శ్రీశైలం, యాదవ్, గ్రామస్తులు బెల్ల లక్ష్మయ్య, బెల్ల బక్కయ్య, బిల్లా శ్రీను, బాలచంద్రయ్య, శ్రీను, రాజు, మల్లేష్, ఆంజనేయులు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా అక్రమ రవాణాను అరికట్టేందుకు కృష్ణ బార్డర్లో చెక్పోస్ట్ ఏర్పాటు

నవీద్.



**ప్రజా జ్యోతి/కృష్ణ /21/ఆగస్టు/2025** నారాయణపేట జిల్లా నుండి ఇతర రాష్ట్రాలకు యూరియా అక్రమ రవాణాను అరికట్టేందుకు నారాయణపేట, కర్ణాటక బోర్డర్లో కృష్ణ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని యూరియా అక్రమ రవాణా పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లో సిబ్బంది 24/7 నిరంతరం పగధ్బందీగా అప్రమత్తంగా ఉంటూ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహిస్తూ యూరియా అక్రమ రవాణా చేసేవారిని పట్టుకోవడం జరుగుతుందన్నారు. యూరియా ఎరువులు దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఎరువుల నియంత్రణ చట్టాన్ని ఉల్లంఘించి అక్రమంగా రవాణా చేస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుంది కృష్ణ ఎస్సై %నవీ% నవీద్ తెలిపారు. ఈరోజు కృష్ణ మండలం తాసిల్దార్ లతో కలిసి కృష్ణ చెక్పోస్ట్ ను తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు.

## శ్రీశైలం జీఓ 98 నిర్వాసితుడు అనారోగ్య సమస్యలతో బొల్లి ఉషన్ కన్నుమూత



**చిన్నంబాయి మండలం, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి):** శ్రీశైలం జీఓ 98 నిర్వాసిత కుటుంబానికి చెందిన బొల్లి ఉషన్ అనారోగ్య సమస్యలతో ఈరోజు కన్నుమూశారు. ఈ వార్త తెలిసిన వెంటనే శ్రీశైలం నిర్వాసితులు వారి స్వయగ్రామమైన గుమ్మడం గ్రామానికి చేరుకొని, పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా జీఓ 98 బాధితుల నేతలు ఉమ్మడి జిల్లాల మాజీ ప్రెసిడెంట్ కురుమయ్య, దాగోజీ రావు, మిగిల్పిందని పేర్కొన్నారు.ఉషన్ గారు ఉద్యోగాల కోసం జిల్లా గడియారం చౌరస్తా వద్ద 189 రోజులపాటు నిరాహార దీక్ష చేపట్టడమే కాకుండా, బీచుపల్లి దేవస్థానం నుంచి 11 రోజులపాటు పాదయాత్రలోనూ, హైదరాబాద్ అసెంబ్లీ కలెక్టర్ కార్యాలయాలను ఎన్నోసార్లు ఆందోళనలతో చుట్టి, నిర్వాసితులకు తగిన ఉద్యోగావకాశాలు కల్పించమని నిర్వాసితులకు తగిన ఉద్యోగావకాశాలు త్వరగా లభిస్తే గానీ, ఉషన్ గారి ఆత్మకు శాంతి చేకూర్తుంది " అని నిర్వాసితులు పేర్కొన్నారు. గుమ్మడ , కురుమయ్య, దాగోజీ రావు, రంగస్వామి, వీరశేఖర్, సుధాకర్, హరి కుమార్ రెడ్డి, వెంకట్రాం రెడ్డి, రాఘవేంద్ర చారి, శ్రీనివాసులు గౌడ్, పురుషోత్తం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని, మృతుని కుటుంబానికి ధైర్యం చెప్పి సంతాపం వ్యక్తం చేశారు.బొల్లి ఉషన్ మృతి నిర్వాసిత కుటుంబాల్లో తీవ్ర సంతాపాన్ని కలిగించిందని, ఆయన కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని నిర్వాసితులు ఆకాంక్షించారు. పెద్ద సంఖ్యలో నిర్వాసితులు సంతాప సభలో పాల్గొన్నారు

## జిల్లా వ్యాప్తంగా నేడే పనుల జాతర

**మెదక్**

పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, స్వచ్ఛభారత్ మిషన్, గ్రామీణ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖల ద్వారా చేపట్టబోయే పనులు ఏకకాలంలో అన్ని గ్రామాలలో ప్రారంభించడం అనే వినూత్న కార్యక్రమంలను ప్రభుత్వం అమలు చేస్తుందని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు గురువారం ప్రకటనలో తెలిపారు.పనుల జాతరలో భాగంగా తేదీ. 22 న శుక్రవారం నాడు కొత్త పనులను ప్రారంభించడానికి ముఖ్యంగా పశువుల పాకలు, గొర్రెల షెడ్లు, కోళ్ల ఫామ్ షెడ్లు, పొలం బాటలు, గ్రామపంచాయతీ, అంగన్వాడీ భవనాలు, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్లు, సెగ్రిగేషన్ షెడ్లు, గ్రామీణ రహదారులు, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖల ద్వారా చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు, శాసన మండల సభ్యులు, పార్లమెంట్ సభ్యులు, పాల్గొంటా రని, ఇట్టి కార్యక్రమాన్ని విజయ వంతం చేయవలసిందిగా సంబంధించిన ఆయన సూచించారు.

## పేదలకు భరోసా కల్పిస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి

**వెల్దుర్తి**

వెల్దుర్తి మండల కేంద్రంలో గురువారం నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి చేతులమీదుగా అర్హులైన 16 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన ఆరు లక్షల 79 వేల రూపాయల విలువగల చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రకాల వైద్య చికిత్సల నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి ఆర్థిక భరోసా కల్పిస్తూ, తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అనంతరం ధర్మారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, నరసింహారెడ్డి, జగ్గశంకర్ గౌడ్, తలారి మల్లేష్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## మెదక్ వరకు త్వరలో రెండు లైన్ల రహదారి వైభవం

**వెల్దుర్తి**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంనుండి మెదక్ వరకు రెండు వరుసల రహదారి నిర్మాణానికి మోక్షం కలుగుతుందని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి గురువారం నాడు విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన సుపరిచితంగా రెండు సంవత్సరాలను పూర్తి చేసుకున్న సందర్భంలో మెదక్ నుండి వెల్దుర్తి వరకు రెండు వరుసల రహదారి త్వరలో నిర్మాణ పనులు చేపడతామని ఆయన అన్నారు. ప్రయాణికులు, వాహనదారులు, ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్న విషయం కాంగ్రెస్ ప్రభుత్వ అధిష్టానానికి తాను తెలియజేశానని, దానికి ప్రభుత్వం వెంటనే స్పందించి త్వరలో మెదక్ వరకు రెండు వరుసల రహదారి నిర్మాణానికి నిధులు కేటాయించి పనుల నిర్మాణాలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి వెల్దుర్తి వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు హనుమన్న గారి నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు నరసింహారెడ్డి పిషరెన్ మెన్ కార్యదర్శి తలారి మల్లేశం తలారి అన్వేష్ సొసైటీ మాజీడైరెక్టర్ పోతిరెడ్డి వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## 24 న జిన్నారం నూతన కోర్టు ప్రారంభం

**పటాన్ చెరు**


జిన్నారం మండల ప్రజల చిరకాల కోరిక అయిన కోర్టు ప్రారంభం ఈనెల 24వ తేదీ ఆదివారం నాడు ప్రారంభానికి ముహూర్తం ఖరారు అయినట్లు అధికారులు తెలిపారు,ఈ సందర్భంగా కోర్టు ఆవరణలో జరుగుతున్న ఏర్పాట్లను మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్,న్యాయవాదులు, స్థానిక నాయకుల తో కలిసి పర్యవేక్షించారు. మండల ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న న్యాయస్థానం ఏర్పాటు కల నెరవేరుతోందని రవీందర్ గౌడ్ తెలిపారు. కోర్టు అందుబాటులోకి వస్తే స్థానిక ప్రజలకు న్యాయం పొందడంలో ఎదురవుతున్న ఇబ్బందులు తగ్గుతాయని, చిన్నచిన్న కేసుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా మండల కేంద్రంలోనే న్యాయం

## మండపం నిర్మాణానికి విరాళం



**కల్వకుర్తి, ఆగష్టు 21 (ప్రజా జ్యోతి) :** కల్వకుర్తి మండల పరిధిలోని తాండ్ర గ్రామ సమీపంలో ఉన్న పురాతన శివాలయం మండపం నిర్మాణానికి గురువారం గ్రామ నాయకులు, ప్రజలతో కలిసి సుధాకర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. మండపం నిర్మాణానికి గోలి సుదర్శన్ రెడ్డి రూ. 3,01,116 లు విరాళం ప్రకటించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ పురాతన శివాలయం అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.శివాలయం అర్చకులు శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ గ్రామస్తులందరి సహకారంతో మండపం నిర్మాణాన్ని చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు విజయకుమార్ రెడ్డి, జైపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, బుచ్చిరెడ్డి, వెంకటరాం రెడ్డి, రఘుమా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి కిష్టయ్య యాదవ్, సర్వేశ్వర్ గౌడ్, బాల్ జంగయ్య, ఆంజనేయులు, లింగం, సాయిలు, హరీష్ యాదవ్, శివ, భాను తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధతో శివలింగానికి అభిషేకాలు..



**దేవరకద్ర ఆగష్టు 21 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలోని స్థానిక ఈశ్వర వీరప్పయ్య స్వామి ఆలయంలో శ్రావణమాసం ముగింపు దశకు చేరుకున్నందుకు గురువారము శివలింగానికి అర్చకులు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. భక్తులు కూడా శివలింగానికి పూజా కార్యక్రమాలు చేసి భజన కార్యక్రమం నిర్వహించారు. అర్చకులు శివలింగానికి అద్భుతంగా అలంకరణ చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు నాగరాజు నాగభూషణం భజన మండలి సభ్యులు ఆలయ పాలక మండలీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి మేలు తలపెట్టి..!



**మంచిర్యాల**

సంప్రదాయంగా వస్తున్న పండుగలను ప్రస్తుతం జరుపుకునే విధానంలో చేస్తున్న పొరపాట్లు పర్యావరణానికి ఎన్నో అనర్థాలు తెచ్చి పెడుతున్నాయి. వినాయక చవితి రోజు చేస్తున్న పొరపాట్లు చీకట్లు మిగుల్చుతున్నాయి. కానీ.. వినాయక చవితి అనగానే ఆకర్షణ, హంగు, ఆడంబరాలకు ప్రాధాన్యం ఇవ్వకుండా కొన్నేళ్లుగా రంగుల వినాయకులకు తీసిపోకుండా వివిధ రూపాలతో భక్తులను ఆకట్టుకునే విధంగా మట్టి గణపయ్యలను చూడముచ్చటగా తీర్చిదిద్దుతున్నారు. పర్యావరణానికి అనుకూలంగా మట్టి గణపతి విగ్రహాలను తయారు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. కనుమరుగవుతున్న కులవృత్తిని కాపాడాలనే సదుద్దేశంతో మట్టి వినాయకుల తయారీతో పాటు ఎంతోమందికి ఉపాధినిస్తున్నారు. నెన్నెల మండలం మైలారం గ్రామానికి చెందిన నాగపూరి రాజేంద్రప్రసాద్ మంచిర్యాలలోని సున్నబట్టివాడలో నివాసం ఉంటున్నారు. ఎంబీఏ, ఎంకాం పూర్తి చేసిన ఆయన కులవృత్తితోపాటు పర్యావరణ పరిరక్షణకు ఆలోచన చేశారు. 2015లో ఏడు మట్టి విగ్రహాలు తయారీ చేసి విక్రయించారు. 2018లో 52 మట్టి ప్రతిమలను రూపొందించి పర్యావరణ హితానికి నడుం బిగించారు. ప్రస్తుతం శ్రీగణేష్ క్లే వర్క్ పేరిట సంస్థను ఏర్పాటు చేశారు. దాదాపు 80 మందికి ప్రత్యక్ష, పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్నారు. మున్ముందు దీపావళికి ఉపయోగించే ప్రతిమలు, ఇంట్లో వినియోగించే మట్టిపాత్రలు, కుండలు ఇలా అన్ని రకాలు తయారీ చేయాలని నిర్ణయించారు.

**మట్టి విగ్రహాలతో ఆదాయం భళా..**

పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించిన మట్టి వినాయకుల తయారీ సరఫరా టెండర్ దక్కించుకున్నారు. 40వేల వినాయకులు సరఫరా చేయనున్నారు. మరోవైపు రెండో అన్నవరంగా పేరొందిన గూడేం సత్యనారాయణ టెంపుల్‌లో ఏర్పాటు చేసే మట్టి వినాయకుడు ఇక్కడే తయారు చేశారు. ఆదిలాబాద్ బీసీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ 2వేల మట్టి వినాయకుడు ఆర్డర్ ఇచ్చింది. ఎనిమిది నుంచి తొమ్మిది అడుగుల ఎత్తులో మట్టి వినాయకులు తయారు చేశారు. వినాయకుల తయారీలో కర్ర, మట్టి, గడ్డితో తడి సున్నం, వాటర్ కలర్‌లు విని యోగించి ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు. ప్ర భుత్వం పర్యావరణంతోపాటు కులవృత్తులను ప్రో త్సహించటానికి ప్రభుత్వ స్థలం లీజుకు ఇస్తే మరింత మందికి ఉపాధినిస్తానని రాజేంద్రప్రసాద్ తెలిపారు.

**తాతల కాలం నుంచి..**

తాతల నుంచి వచ్చిన వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని మట్టి వినాయకులు తయారీ చేసి ఆదర్శంగా నిలుస్తున్నాడు మంచిర్యాలకు చెందిన తాళ్లపల్లి తిరుపతి. ఇంటర్ పూర్తి చేసి కులవృత్తి మట్టికుండల తయారీలో తర్ఫీదు పొందాడు. స్వచ్ఛంద సంస్థలు, పర్యావరణ ప్రేమికుల సహకారంతో ఏటా 2వేల విగ్రహాలకు పైన మట్టి విగ్రహాలు తయారు చేసి ఆర్డర్‌పై ఇస్తుంటాడు. మూ డు కుటుంబాలు మట్టి వినాయకుల తయారీలో పాలు పంచుకుంటూ జీవనం సాగిస్తున్నాయి. చిన్న విగ్రహాలను చూడముచ్చటగా తీర్చిదిద్ది మార్కెట్లో విక్రయిస్తుంటా రు. మట్టికి సులువుగా కరిగే గుణం ఉంటుంద ని, విగ్రహాల తయారీలో చెరువు మట్టి వినయోగంతో పూడిక సమస్య తొలగిపోతందుని అందుకే మట్టికి ప్రాధాన్యం ఇస్తున్నామని తిరుపతి తెలిపారు.